విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
ఆదివారం 07 డిసెంబర్ 2025

# పోలీసుశాఖకు మంచిపేరు తీసుకొచ్చేలా సమిష్టి విధులు నిర్వర్తిద్దాం...
# ప్రజలకు మెరుగైన సేవలు అందిద్దాం

- జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో ఘనంగా 63 వ హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవం
- హోంగార్డుల సాయుధ ప్లటూన్ల నుండీ గౌరవ వందనం స్వీకరించి హోంగార్డులకు శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ




అనంతపురం, డిసెంబర్ 6 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో శనివారం 63 వ హోంగార్డుల ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ పి.జగదీష్ %ఖూూ% గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా సాయుధ హోంగార్డుల ప్లటూన్ల నుండీ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పరేడ్ పరిశీలన వాహనంపై వెళ్లి ప్లటూన్లను పరిశీలించారు. ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడారు.

జిల్లా ఎస్పీ గారి ప్రసంగం :

తొలినాళ్లలో వలంటీర్ వ్యవస్థగా ఏర్పాటైన హోంగార్డు వ్యవస్థ ప్రస్తుతం పోలీసుశాఖలో కీలకంగా ఉంటోంది. హోంగార్డులు పోలీసుశాఖలో అంతర్భాగం. పోలీసులతో సమానంగా అన్ని రకాల సేవలు అందిస్తుండటం అభినందనీయం. సాధారణ డ్యూటీల మొదలు క్లిష్టతర విధుల వరకు అన్నింటా చక్కగా పని చేస్తున్నారు. పోలీసులకు ఏమాత్రం తీసిపోని విధంగా శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, నేరాల నియంత్రణ, డ్రైవర్ ,కంప్యూటర్ ఆపరేటింగ్... ఇలా చాలా రకాల విధుల్లో హోంగార్డుల పాత్ర కీలకం. పోలీసుశాఖ మంచి పని తీరుకు మీ తోడ్పాటు ఉండటం అభినందనీయం. పనికి తగ్గట్టు రివార్డులు, ప్రశంసలు ఉంటున్నాయి. జిల్లాలో పోలీసులతో పాటు హోంగార్డుల సంక్షేమం కోసం పలు చర్యలు చేపట్టాం. మునుపెన్నడూ లేని విధంగా పోలీసులతో పాటు హోంగార్డుల పిల్లల చదువుల ప్రోత్సాహంలో భాగంగా మెరిట్ స్కాలర్ షిప్పులు అందజేశాము. పోలీసు యూనిఫాం ధరిస్తున్నందుకు మనమంతా గర్వపడాలి. పోలీసుశాఖ ప్రతిష్ట పెరిగేలా సమిష్టిగా క్రమశిక్షణతో పనిచేయాలి.

హోంగార్డుల గ్రీవేన్స్ స్వీకరణ :

హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకుని ప్రత్యేకించి హోంగార్డులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా దర్బార్ నిర్వహించి ఫిర్యాదులు స్వీకరించారు. ఐ.డి కార్డులు జారీ చేయాలని, వ్యక్తిగత సమస్యలతో పాటు వృత్తిపరమైన సమస్యలను జిల్లా ఎస్పీ గారి ముందు విన్నవించారు. ఈ సమస్యలన్నింటినీ సమగ్రంగా విని సాధ్యాసాధ్యాలను బట్టి త్వరితగతిన పరిష్కారం చూపుతామని ఎస్పీ గారు భరోసా ఇచ్చారు.


అనంతరం హోంగార్డులకు స్పోర్ట్స్ మీట్ లో భాగంగా నిర్వహించిన 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ , లెమన్ స్పూన్ , బ్యాండ్ పార్టీ మ్యూజిక్ ప్లే , మ్యుజికల్ ఛేయిర్ విజేతలకు జిల్లా ఎస్పీ గారి చేతుల మీదుగా మెమొంటోలు ప్రదానం చేశారు

500 మంది హోంగార్డులకు టీషర్టులు పంపిణీ

వివిధ బందోబస్తులలో రోప్ పార్టీ, తదితర కీలక విధులు నిర్వర్తించే సమయంలో ఉపయోగపడే తెల్ల టీ షర్టులు 500 మంది హోంగార్డులకు జిల్లా ఎస్పీ గారి చేతుల మీదుగా పంపిణీ చేశారు

ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, సి.ఐ లు వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, రాజేంద్రనాథ్ యాదవ్ , జగదీష్ , శేఖర్, ఆర్ ఐ పవన్ కుమార్, ఆర్ ఎస్ ఐ లు హోంగార్డ్ ఇన్ఛార్జి జాఫర్, బాబ్జాన్ , మగ్బూల్, రమేష్ నాయక్ , జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, గాండ్ల హరినాథ్, లక్ష్మినారాయణ, శివ, జిల్లాలోని హోంగార్డులు, ఏ.ఆర్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటి కృషితోనే నిధులు వచ్చాయి



- మొదటి రోడ్డు శివాలయ పునర్నిర్మాణానికి నిధులు రావడంపై ఆలయ కమిటీ హర్షం
- త్వరలోనే ఆలయ నిర్మాణ పనులు చేపడుతామన్న చైర్మన్ నరేంద్ర చౌదరి
- ఆలయానికి లక్ష్మీరెడ్డి, శ్రీనివాస్ చౌదరి రూ.6 లక్షల విరాళం ప్రకటన
- మరికొంత మంది దాతలు ముందుకు రావాలని పిలుపు

అనంతపురం, డిసెంబర్ 6 (అనంత ప్రభ)
అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కృషితోనే మొదటి రోడ్డు శివాలయ పునర్నిర్మాణానికి నిధులు వచ్చాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మొదటి రోడ్డు శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండరామ స్వామి ఆలయ చైర్మన్ అమిలినేని నరేంద్ర చౌదరితో పాటు ఆలయ కమిటీ సభ్యులు, ప్రధాన అర్చకులు శనివారం సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించారు. ఆలయానికి 3.60 కోట్ల రూపాయలు కేటాయిస్తూ దేవాదాయ శాఖ నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ అమిలినేని నరేంద్ర చౌదరి మాట్లాడుతూ ఇక్కడ ఆలయ పూర్ణ నిర్మాణం చేయాలని చాలా రోజుల నుంచి ప్రతిపాదన ఉందన్నారు. భక్తులు కూడా ఇక్కడ ఆలయం నిర్మాణం జరగాలని చాలా రోజులుగా కోరుకుంటున్నట్లు తెలిపారు. భక్తులు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నూతన ఆలయ కమిటీ సభ్యుల దృష్టికి ఈ పునర్నిర్మాణ ప్రతిపాదన తీసుకెళ్లారు. ఆలయ కమిటీ చైర్మన్ నరేంద్ర చౌదరి, కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారి దృష్టికి తీసుకెళ్లారు. భక్తులు ప్రజల కోరికలు ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవతో సాకారం అవుతోందన్నారు. ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఇతర ఉన్నత స్థాయి అధికారుల వద్దకు తిరిగి, ఎంతో కృషి చేసి నిధులు వచ్చేలా చేశారన్నారు. త్వరలోనే ఆలయ పునర్నిర్మాణ పనులు చేపడతామని అయితే ఇందుకు కొందరు దాతల సహకారం కూడా అవసరం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. మాజీ కార్పొరేటర్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు లక్ష్మిరెడ్డి..తన వ్యాపార భాగస్వామి శ్రీనివాస్ చౌదరితో కలసి ఆరు లక్షల రూపాయలు విరాళం ప్రకటించారు. ఆడిటర్ ఆదిశేషయ్య లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మొదటి రోడ్డు శివాలయానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని ఆలయం పునర్నిర్మాణం జరుగుతుండటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇప్పుడు ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులతోపాటు మరో తొంబై లక్షల రూపాయల వరకు కావలసి ఉంటుందని... ఇందుకు తన వంతుగా 6 లక్షల రూపాయలు అందజేసినట్లు లక్ష్మిరెడ్డి తెలిపారు. మరి కొంతమంది భక్తులు ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తర్వాత ఆలయం అద్భుతంగా నిర్మాణం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నరసింహ శాస్త్రి, ఆలయ కమిటీ సభ్యులు దొండ్లగు రాజు, వెంకట రత్నమ్మ, దేవరకొండ రత్నమ్మ, విష్ణువర్ధన్, వనితా భాయ్, రాధా, నాగ ఆదిశేషయ్య, అనిత, శ్రీదేవి, చరణ్ తేజ్, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ భగవాను స్వరూపం, శ్రీశ్రీ సద్గురు నారాయణార్యారూఢ స్వామి

- ఎన్నో ఆపదలు కష్టాలలోను సడలని భక్తి
- తన మనస్సు భక్తి మార్గం వైపు మళ్ళి
- శ్రీసంగమేశ్వర స్వామి ఆశీస్సులే శ్రీ సద్గురువుగా రాజయోగం నొసాగిన
- శ్రీ సద్గురు నారాయణస్వామి



బెలుగుప్ప, డిసెంబర్ 6 (అనంత ప్రభ)
బెలుగుప్ప మండలం విరుపాపల్లె లో భక్తుల కోరికలు తీర్చే కొంగ బంగారంగా వేసినటువంటి శ్రీ శ్రీ సద్గురు శ్రీ నారాయణ స్వామి 52వ ఆరాధన ఆరాధన రథోత్సవం డిసెంబర్ 15 న విరుపాపల్లి దేవస్థానం నందు ఆలయ మఠాధిక్షులు శ్రీ సద్గురు నారాయణస్వామి ఆశీస్సులతో ఆలయ పీఠాధిపతి శ్రీ సూర్యనారాయణ స్వామి ఆధ్వర్యంలో డిసెంబర్ 15న భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. అయితే నాడు ఉరవకొండ మండలం వై. రాంపురం గ్రామంలో నిలిచినటువంటి శ్రీ జగద్గురు శ్రీ సంగమేశ్వర స్వామి జగతికే పెద్ద గురువుగా అవని భారం మోపి, అందరికీ ఆదర్శ దైవంగా వైరాంపురంలో నిలచిన శ్రీ సంగమేశ్వర స్వామి వారిని శ్రీ సద్గురు నారాయణస్వామి వారు భక్త మార్గంలో శ్రీ సంగమేశ్వర స్వామి గురువును ఆశ్రయించి శ్రీ సంగమేశ్వర స్వామికి సేవ చేయాలనే సంకల్పంతో శ్రీశ్రీ సద్గురు నారాయణస్వామి తాతయ్య , శివ స్వరూపుడైనా శ్రీ సంగమేశ్వర స్వామి భక్తి మీద మక్కువతో 12 సంవత్సరాల పాటు శ్రీ సంగమేశ్వర స్వామి కి సేవలు ఆచరించిన శ్రీ సద్గురు నారాయణస్వామి తన గురు దీక్షతో శ్రీశ్రీ సంగమేశ్వర స్వామి యొక్క ఆతిథ్యం పొంది సేవ చేసిన సంకల్పానికి గురుభక్తి కి మెచ్చి శ్రీశ్రీ సంగమేశ్వర స్వామి, శ్రీ సద్గురు నారాయణస్వామి తాతయ్యకు అభయం నొసగి వరమును ప్రసాదించి శ్రీ సంగమేశ్వర స్వామి ఆశీస్సులతో శ్రీ సద్గురువుగా విరుపాపల్లి గ్రామంలో ప్రసిద్ధి చెందిన గురువుగా జగమెరిగిన దొడ్డ గురువుగా శ్రీ సద్గురు శ్రీ నారాయణ స్వామి విరుపా పల్లి గ్రామం నందు వెలుగొందుతున్నారు. ఎంతోమందికి తనను నమ్మినటువంటి భక్తుల యడల పాపాలను హరించి శ్రీ శ్రీ సద్గురు నారాయణస్వామి కోర్కెల తీర్చే కొంగు బంగారంగా వెలుగొందుతున్నారు

## ధర్మవరంలో వాజ్‌పేయి విగ్రహ ప్రతిష్ఠకు సిద్ధమైన మహోత్సవం



ధర్మవరం, డిసెంబర్ 6 (అనంత ప్రభ)
ధర్మవరం నియోజకవర్గంలో ఒక చారిత్రాత్మక ఘట్టంగా, భారతరత్న, మాజీ ప్రధానమంత్రి, శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి గారి కాంస్య విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఈ నెల డిసెంబర్ 11వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు ధర్మవరం పట్టణంలోని కాలేజీ సర్కిల్ వద్ద నిర్వహించబడనున్నట్లు మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు.
ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ..., వాజ్‌పేయి గారి సేవలు, సమగ్ర భారత నిర్మాణానికి చేసిన కృషి, దేశ రాజకీయాలకు అందించిన విలువలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఈ మహోన్నత నేతకు ధర్మవరం పట్టణంలో కాంస్య విగ్రహ ప్రతిష్ఠ జరగడం నియోజకవర్గ ప్రజలందరికీ గర్వకారణమన్నారు. విగ్రహ ప్రతిష్ట అనంతరం కాలేజీ గ్రౌండ్‌లో బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సారథ్యంలో, సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నదని వివరించారు. అలాగే ధర్మవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 2087 మంది పదో తరగతి విద్యార్థి%-%విద్యార్థినులకు ఉచిత సైకిల్ పంపిణీ కూడా అదే వేదికపై జరగనున్నట్లు హరీష్ బాబు వెల్లడించారు. విద్యార్థుల భవిష్యత్ ప్రగతి దిశగా మంత్రి సత్య కుమార్ యాదవ్ తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో మంది తల్లిదండ్రులపై ఉన్న ఆర్థిక భారం తగ్గించడమే కాకుండా విద్యార్థుల్లో ఉత్సాహాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. ఈ మహా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, కేంద్ర మంత్రులు, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని చెప్పారు. ధర్మవరం పట్టణం ఇటువంటి అరుదైన ఘనతను అందుకుంటుండటం నియోజకవర్గ భాగ్యమని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో నియోజకవర్గంలోని ఎన్డీఏ కూటమి నాయకులు, ఎన్డీఏ కార్యకర్తలు మరియు ప్రజలు అందరూ స్వచ్ఛందంగా, పెద్ద సంఖ్యలో హాజరై, కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని హరీష్ బాబు కోరారు.

## అంబేద్కర్ ఆశయ సాధన దిశగా కూటమి పాలన - ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు




రాయదుర్గం, డిసెంబర్ 6 (అనంత ప్రభ)
సమాజంలో ఆర్థిక, సామాజిక అసమానతలు రూపుమాపడానికి భారత రాజ్యాంగ రూపకర్త మహనీయుడు బి ఆర్ అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. రాయదుర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అంబేద్కర్ జీవితం, ఆయన బోధనలు, ఆయన నేతృత్వంలో ఇచ్చిన రాజ్యాంగం, వీటన్నిటిని స్మరించుకోవడం మనందరి ధర్మమన్నారు. కడు పేదరికంలో పుట్టినా... విజ్ఞాన సముపార్జనకు అది అడ్డు కాదని నిరూపించిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అన్నారు. ఆయన జీవితాన్ని గమనించినట్లయితే చదువుతోనే జ్ఞానం, వికాసం, అభివృద్ధి, చైతన్యం సాధ్యపడుతుందనేది మనందరికీ స్పష్టంగా బోధపడుతుందన్నారు. బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగం కల్పించడానికి ఆ మహనీయుడు చేసిన కృషి, పౌర సమాజ బాగు కోసం జీవితకాలం పడిన తపన, తాపత్రయము స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన చూపిన మార్గంలో రాష్ట్రంలో చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. బలహీన వర్గాలు, దళితులు, మైనార్టీలు అందరి బాగుకోసం అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. ముఖ్యంగా సామాజిక పెన్షన్లను పెద్ద ఎత్తున పంపిణీ చేస్తుండడం నిరుపేద కుటుంబాలకు గొప్ప ఆలంబనగా నిలుస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలే అంబేద్కర్ కి ఘనమైన నివాళని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు. సమాజంలో ఆర్థిక, సామాజిక అసమానతలు తగ్గే విధంగా చంద్రబాబు ప్రభుత్వం మరింత గొప్పగా పనిచేస్తుందని బలహీన వర్గాల అందరికీ భరోసా ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు కురుబ హనుమంతు, కౌన్సిలర్ ప్రశాంతి, బండి భారతి, పోరాళ్ల పురుషోత్తం, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బిటిపి.చిన్న క్రిష్ణ , గుమ్మఘట్ట మండలం ఐ టిడిపి అధ్యక్షులు బిటిపి రవిచంద్ర, గ్యాస్ కృష్ణ, మల్లి,రామంజి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం
## నగర అధ్యక్షులు శ్రీ పొదిలి బాబురావు గారు..



అనంతపురం, డిసెంబర్ 6 (అనంత ప్రభ)
జనసేన పార్టీ నగర కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు-బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహానుభావుడు, భారతరత్న డా. శ్రీ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు.
ఉమ్మడి అనంతపురము జిల్లా అధ్యక్షులు, ఆహుడా చైర్మన్ శ్రీ టి.సి.వరుణ్ గారి సూచనల మేరకు, నగర అధ్యక్షులు శ్రీ పొదిలి బాబురావు గారి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా శ్రీ పొదిలి బాబురావు గారు మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు, గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు పంచాయతీరాజ్ వ్యవస్థలో చక్కటి సంస్కరణలు చేపట్టారు. అందులో భాగంగా 77 డివిజనల్ డెవలప్మెంట్ కార్యాలయాలు మొన్నటి రోజున ప్రారంభించారు. అదే విధంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో 10 వేల మంది ఉద్యోగులకు పారదర్శకంగా ప్రమోషన్లు కల్పించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు శ్రీ సిద్ధూ, శ్రీ అవుకు విజయ్ కుమార్, శ్రీ ముప్పూరి కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శిలు: శ్రీ హుస్సేన్, శ్రీ చోటు కె ఎల్ ఎస్ , నగర కార్యదర్శిలు శ్రీ శేషాద్రి, నెట్టికంటి హరీష్, కార్యక్రమాల కమిటీ సభ్యుడు శ్రీ సంతోష్ మరియు వీరమహిళలు శ్రీమతి శైలజ, శ్రీమతి శరణ్య, శ్రీమతి మంజుల, శ్రీమతి సుందరి, అదేవిధంగా నాయకులు శ్రీ హిద్దు, శ్రీ ప్రసాద్, శ్రీ పూల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## యువత అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు రావాలి



యాడికి, డిసెంబర్ 6 (అనంత ప్రభ)
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా యాడికి మండలం రాయలచెరువులోని అంబేద్కర్ విగ్రహానికి జనసేన మండల కన్వీనర్ కోడి సునీల్ కుమార్ పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు అందేలా అంబేద్కర్ జీవితాంతం పోరాడిన తీరు విశేషమని, ప్రజలు హక్కుల పట్ల మాత్రమే కాకుండా బాధ్యతల పట్ల కూడా నిబద్ధత చూపినప్పుడే అంబేద్కర్‌కు నిజమైన గౌరవం చేకూరుతుందని అన్నారు. డబ్బు, బలగం ఉన్నవారికే అధికారము పరిమితమైపోతున్న ఈ కాలంలో యువత అంబేద్కర్ స్ఫూర్తితో మార్పు కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అగ్రకులాల్లో కూడా బలహీన వర్గాలు ఉన్నాయనీ, కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ న్యాయం చేసే బాధ్యత అధికారులపై ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ జేఏసీ అధ్యక్షుడు మహేష్, నాయకులు చుట్టా కుల్లాయప్ప, మహేంద్ర, జనసేన నాయకులు జాకీర్, మధు ఆచారి, వెంకటేష్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అబ్దుల్ రహిమాన్, కాశీ, శివా, చిన్న, లక్ష్మణ్ పాల్గొన్నారు

## లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, డిసెంబర్ 6 (అనంత ప్రభ)
యాడికి మండలం రాయలచెరువు గ్రామం లోని లీలావతి వృద్ధాశ్రమంలో రాయల చెరువు గ్రామానికి చెందిన కోనాపురం లక్ష్మీరంగడు ప్రథమ వర్ధంతి సందర్భంగా అతని భార్య రామ లక్ష్మమ్మ కుమారులు సురేష్ బాబు, రాజేష్ బాబు, కుమార్తె హరిణి బంధుమిత్రులతో కలిసి ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి మరియు ఆశ్రమంలోని వృద్ధులు వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు

## యాడికి కాలువకు నీరు విడుదల చేయాలని వినతి



యాడికి, డిసెంబర్ 6 (అనంత ప్రభ)
యాడికి కాలువకు నీరు వదలాలని తాడిపత్రిలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డికి యాడికి మండల టిడిపి నాయకులు, రైతులు వినతిపత్రం అందజేశారు. ఈ సంవత్సరం తుంగభద్ర డ్యామ్‌లో నీళ్లు పుష్కలంగా ఉన్న నేపథ్యంలో కాలువకు నీరు విడుదల చేస్తే మండలమంతా సస్యశ్యామలమవుతుందని వారు విన్నవించారు. భూగర్భ జలస్థాయి పెరిగి బోరు బావులకు కూడా మేలు జరుగుతుందని రైతులు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి నీటిని విడుదల చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పరిమి శ్రీహరి, రూపునేని రాజశేఖర్, నరసింహ చౌదరి, రైతులు రమణయ్య, వెంకట్ నాయుడు, శివప్రసాద్ నాయుడు, సుబ్బ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ నిధి వాల్ పోస్టర్ విడుదల చేసిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి



యాడికి, డిసెంబర్ 6 (అనంత ప్రభ)
తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి నివాసంలో శనివారం జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, డి ఆర్ డి ఏ కార్యదర్శి వీరస్వామి, యాడికి మండల టిడిపి నాయకులతో కలిసి స్త్రీ నిధి వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వీరాస్వామి మాట్లాడుతూ, డ్వాక్రా మహిళలు ప్రభుత్వం అందిస్తున్న స్త్రీ నిధి, డ్వాక్రా రుణాలను పూర్తిగా వినియోగించుకొని చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ప్రతి మహిళ తమ కుటుంబ ఆదాయాన్ని పెంచుకునేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పరిమి శ్రీహరి, రూపునేని రాజశేఖర్, నరసింహ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కొత్తరాయుడు స్వామి ఆలయ అభివృద్ధికి భక్తుల విరాళాలు





యాడికి, డిసెంబర్ 6 (అనంత ప్రభ)
యాడికి మండలం చింతలాయపల్లి గ్రామ సమీపంలోని శ్రీ లక్ష్మీ కొత్త వెంకటరమణ స్వామి (కొత్తరాయుడు స్వామి) దేవస్థాన అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. నూతన ధ్వజస్తంభం నిర్మాణం సహా ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు దాతలు ( భక్తులు) విరాళాలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా హైదరాబాదుకు చెందిన వేల్లబోయిన పుల్లన్న, లక్ష్మీదేవి దంపతుల కుమారుడు కొత్తరాయుడు, స్వామి వారి ఆలయ అభివృద్ధి నిమిత్తం రూ.1,50,516ను ఆలయ అభివృద్ధి కమిటీకి అందజేశారు. అలాగే అనంతపురం రాచమడుగు ఆంజనేయులు గుప్తా దంపతులు కూడా ఆలయ అభివృద్ధి కొరకు రూ.50,116ను కమిటీ వారికి అందజేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ నూతన ధ్వజస్తంభం సహా ఆలయంలో జరుగుతున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తూ, ఆలయంలోని ధ్వజ-స్తంభం శిథిలమైనదని, వీటి స్థానంలో నూతన ధ్వజస్తంభం ఏర్పాటు అలాగే ఆలయ అభివృద్ధిని కూడా చేయాలనే వార్తలను పత్రికల ద్వారా తెలుసుకున్న భక్తులు స్వామివారి సేవలో భాగస్వాములవుతున్న సందర్భంగా ఆలయ కమిటీ వారు పాత్రికేయ మిత్రులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ, ఆలయ అభివృద్ధిలో ఇప్పటికే సహకరించిన దాతలు రవ్వ రామచంద్రయ్య గుప్తా, రవ్వ లక్ష్మణస్వామి, గంగవరం శ్రీరాములు శెట్టి కుమారులు రాజు,సురేష్, రాచర్ల కృష్ణయ్య స్వామి కుమారులు మరియు మరి కొంతమంది భక్తులు కూడా ఆలయ అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారని, ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు

## సబ్సిడీ వేరుశనగ పంపిణీ



ఉరవకొండ , డిసెంబర్ 6 (అనంత ప్రభ)
రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులుపయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు...లత్తవరం గ్రామ రైతు సేవ కేంద్రంలో శనివారం రబీ సీజన్ కు సంబంధించి సబ్సిడీ వేరుసెనగ రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ భోధపాటి గోవిందప్ప , వంకల పాటి మోహన్,నాగరాజు, రామకోటి, అంజినప్ప, సుంకన్న, గ్రామ రైతులు రైతు సేవ అధికారి యోగానంద, పాల్గొన్నారు. అలాగే వేరుశనగ కావలసిన రైతులు రైతు సేవా కేంద్ర సిబ్బంది దగ్గరికి వెళ్లి వారి వేలిముద్రలు నమోదు చేసుకొని డబ్బులు చెల్లించిన పక్షంలో వారికి తక్షణమే వేరుసెనగ అందించడం జరుగుతుందన్నారు. వేరుశెనగ కే6 రకము క్వింటాల్ పూర్తి ధర 9200 రూపాయలు సబ్సిడీ 3680 రూపాయలు(40%) పోను రైతు చెల్లించవలసిన వాటా (60%) ధర 5520 రూ-పాయలు. అర్థ ఎకరాకు ఒక బ్యాగు (30 అర్ద ఎకరా నుంచి ఒక ఎకరాకు రెండు బ్యాగులు ఎకరా పైన ఉంటే మూడు బ్యాగులు ఇవ్వటం జరుగుతుందని తెలియజేయడమైనది.

## పంచాయతీ కాంప్లెక్స్ ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు వినతి



యాడికి, డిసెంబర్ 6 (అనంత ప్రభ)
తాడిపత్రి పట్టణంలో శనివారం ఎమ్మెల్యే జె.సి. అస్మిత్ రెడ్డి నిర్వహించిన ప్రజా దర్బార్‌లో యాడికి యువకులు పంచాయతీ కాంప్లెక్స్ సమస్యపై వినతి పత్రం అందజేశారు. 2018లో మాజీ శాసనసభ్యులు జె.సి. ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో స్పర్శ స్వచ్ఛంద సంస్థ సహకారంతో నిర్మించిన ఆధునిక పంచాయతీ కాంప్లెక్స్ కోర్టు వివాదాల కారణంగా ఇప్పటివరకు వినియోగంలోకి రాలేదని వారు తెలిపారు. పంచాయతీ కాంప్లెక్స్ పూర్తిసా-ధయిలో వినియోగంలోకి వస్తే గ్రామ పంచాయతీకి సంవత్సరానికి దాదాపుగా 8 నుండి 10 లక్షల వరకు ఆదాయము వస్తుందని, గత ఏడు సంవత్సరాల్లో దాదాపుగా 50 నుండి 70 లక్షల వరకు పంచాయతీకి ఆదాయం నష్టపోయిందని వారు వివరించారు. వారి వినతిపై ఎంఎల్ఏ జె.సి. అస్మిత్ రెడ్డి సానుకూలంగా స్పందించి, కోర్టు వివాదాన్ని చర్చల ద్వారా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకొని, పంచాయతీ కాంప్లెక్స్ ను వినియోగంలోకి తీసుకురావడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెల్ పాయింట్ చాంద్ భాష, ఫైబర్ చందు, అచ్చుకట్ల భాష, ఫిరోజ్ బాషా, కోటవీధి షేక్షా, బోయ పాండు, చిట్టెము చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా యాడికిలో ఘన నివాళులు



యాడికి, డిసెంబర్ 6 (అనంత ప్రభ)
భారత రాజ్యాంగ నిర్మాత, మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా యాడికి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పండు శ్రీరాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాతకుట్ల బాలు మాదిగ, గౌరవ అధ్యక్షులు శ్రీనివాసులు మాదిగ, అధికార ప్రతినిధి చిరంజీవి మాదిగ, ప్రధాన కార్యదర్శి జానకి రాముడు మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నరసింహులు మాదిగ, సూర్యుడు మాదిగ, వెంకటరాముడు మాదిగ, రామాంజనేయులు మాదిగ, కుల్లాయప్ప మాదిగ, నాగార్జున మాదిగ, సుబ్బరాయుడు మాదిగ, సూర్యనారాయణ మాదిగ తదితరులు పాల్గొని అంబేద్కర్ జీవిత స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ దళితులు, బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అని, ఆయన సిద్ధాంతాలు యువతలో ప్రేరణనిచ్చే శక్తి కలిగివున్నాయని, సమాజ ప్రగతికి అంబేద్కర్ ఆలోచనలు శాశ్వత దిక్సూచి అని పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపులో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతూ అంబేద్కర్ ఆశయాలను కాపాడే దిశగా కట్టుబడి పనిచేస్తామని చెప్పారు.

## రాయదుర్గంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు ..



రాయదుర్గం, డిసెంబర్ 6 (అనంత ప్రభ)
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు గౌరవ మాన్యశ్రీ ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ అన్న గారి నాయకత్వంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు . శనివారం రాయదుర్గం లో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా

రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 69 వ వర్ధంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి గోవింద్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అనగారిన ప్రజల పక్షాన పోరాడినటువంటి అనేక విషయాలు గుర్తు చేశా-రు

ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి గోవింద్. రాయదుర్గం తాలూకా అధ్యక్షులు వన్నూరు స్వామి గుమ్మగట్ట మండల అధ్యక్షుడు సురేష్. గుమ్మగట్ట మండల ఉపాధ్యక్షుడు మహేష్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పీడీ వన్నూరప్ప. మాజీ కౌన్సిలర్ ఆనంద్. ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బిటిపి. చిన్న క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సింగనమల ఎంపీడీవో కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు ఘన నివాళి...



శింగనమల, డిసెంబర్ 6 (అనంత ప్రభ)
మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఎంపీడీవో భాస్కర్ ఆధ్వర్యంలో , ఏవో నాగభూషణం రెడ్డి.డిప్యూటీ ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండల కన్వీనర్ మారుతి నాయుడు చిన్న జలాలపురం సుధాకర.ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పంచాయితీ కార్యదర్శులు తిప్పేస్వామి , ఉపాధి హామీ టెక్నికల్ ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న - మెట్టు విశ్వనాథ రెడ్డి



రాయదుర్గం, డిసెంబర్ 6 (అనంత ప్రభ)
శనివారం బొమ్మనహాల్ మండలం బొల్లనగుడ్డం గ్రామంలో కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది రాష్ట్ర జాయింట్ సంయుక్త కార్యదర్శి మెట్టు విశ్వనాథ రెడ్డి కార్యకర్తల సమస్యలను అడిగి తెలుసుకున్నారు కార్యకర్తలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని ఏ కష్టం వచ్చినా నేను తోడుగా ఉంటానని ఎప్పుడు ఫోన్ చేసినా నేను అందుబాటులో ఉంటానని కార్యకర్తలకు తెలియజేశారు

కష్టపడ్డ కార్యకర్తలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుందని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ స్థానిక సర్పంచు ఎంపీటీసీ వైసిపి సీనియర్ నాయకులు యువ కార్యకర్తలు అనుబంధ విభాగాల కమిటీ అధ్యక్షులు వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజా పరిషత్ సమావేశ భవనం నందు అంబేద్కర్ 69వ వర్ధంతి




అనంతపురం, డిసెంబర్ 6 (అనంత ప్రభ)
స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సమావేశ భవనం నందు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు పాల్గొని, గౌరవ అంబేద్కర్ గారి చిత్ర పటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ ప్రజా సేవకులుగా పనిచేసే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి రాజ్యాంగబద్ధంగా పనిచేయడమే కాకుండా, రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించేలా, బాధ్యతాయుతంగా వారు విధులు నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ జి.వెంకట సుబ్బయ్య గారు, కార్యాలయ పరిపాలనాధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

## స్టార్ ప్యారడైజ్ హైస్కూల్‌లో బి ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి



యాడికి, డిసెంబర్ 6 (అనంత ప్రభ)
భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని యాడికి మండల కేంద్రంలోని స్టార్ ప్యారడైజ్ హైస్కూల్‌లో శనివారం ఘనంగా నివాళులు అర్పించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ మేనేజ్‌మెంట్ సభ్యులు రంగ, ఇలాహి, నాగేంద్ర మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని, ప్రజలందరికీ సమాన హక్కులు, సమన్యాయం అందించే దిశగా చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. రాజ్యాంగ రూపకల్పనలో ఆయన చూపిన దూరదృష్టి తరతరాలకు దారి చూపే వెలుగుదీపమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుమాంజలి, కుమారి, కృష్ణవేణి, పరమేష్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామీణ స్థాయిలో 2027 నాటికి 10,000 యువ పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దడం



మంగళగిరి, డిసెంబర్ 6 (అనంత ప్రభ)

మంగళగిరి ఈరోజు మంగళగిరి కేంద్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఒక్క కుటుంబం %-% ఒక వ్యాపారవేత్త" (వన్ ఫ్యామిలీ %-% వన్ ఇంట్రెప్రెనేర్) ప్రభుత్వ కార్యక్రమంతో అనుసంధానంగా మ్సమ్ ప్రమోషన్ కౌన్సిల్ నుండి రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ యువతకు వ్యవస్థీకృత పారిశ్రామిక ప్రోత్సాహ సేవల ప్రతిపాదన సమర్పించడం జరిగింది

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పురోగతిని గ్రామీణ కుటుంబాల స్థాయిలో బలోపేతం చేయాలనే మీ దూరదృష్టి పథకం ు "ఒక్క కుటుంబం %-% ఒక వ్యాపారవేత్త" ు రాష్ట్రవ్యాప్తంగా ఒక కొత్త పారిశ్రామిక విప్లవానికి మార్గం సుగమం చేయడం విశేషం. ఈ మహత్తర లక్ష్యాన్ని మరింత వేగవంతంగా, వ్యవస్థీకృతంగా అమలు చేసేందుకు మ్సమ్ ప్రమోషన్ కౌన్సిల్ తరఫున మా ప్రతిపాదనను సాదరంగా సమర్పిస్తున్నాము.

## డైరెక్టర్ మాంచో ఫెర్రర్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు

అనంతపురం, డిసెంబర్ 6 (అనంత ప్రభ)

పేదల జీవితాల్లో వెలుగు,విద్యా, వైద్యం, క్రీడా, ఉపాధి, ఇళ్ల నిర్మాణాలు, ఆర్థిక చేయూత,మహిళా సాధికారతకు తోడపడి కొన్ని లక్షల మంది గుండెల్లో స్థానం సంపాదించుకున్న రూ- రల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్. డి. టి) డైరెక్టర్ మాంచో ఫెర్రర్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు. మాంచో ఫెర్రర్ గారు ఆయురారోగ్య, సుఖసంతోషాలతో వందేళ్లు వర్థిల్లాలని ఆకాంక్షి%శీ%చారు. కార్యక్రమంలో యమ్. ఆర్. పి. ఎస్ హె.చ్ అక్కులప్ప మాదిగ (రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి) మాట్లాడుతూ ఆర్. డి. టి. మంచు ఫరెర్ గారి పుట్టినరోజు సందర్భంగా బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి ఫెరెర్ సేవలు చరిత్రతికం అని కొనియాడారు, చెట్టు మొక్కతో సత్కరించారు....కార్యక్రమంలో ఆనాటి దళిత ఉద్యమ నాయకుడు దళితుల వర్గీకరణ కోసం ఎన్నో పగలు రాత్రులు వర్గీకరణ కోసం అసువులు బాసిన ఉద్యమ నేత స్వర్గీయ కే. ఎస్. బాబుగారి ముద్దుల బిడ్డ కే.ఎస్ సువర్ధన్ రాజు మాదిగ



ఉమ్మడి అనంతపురం యువజన అధ్యక్షులు, అమర్నాథ్ అనంతపురం అర్బన్ ఉపాధ్యక్షులు(రుద్రంపేట), నాగరాజు అనంతపురం అర్బన్ అధ్యక్షులు,లక్ష్మి నారాయణ (కాంట్రాక్టర్), త్యాగరాజు. పులి జిల్లా స్టాఫ్ రిపోర్టర్, సీనియర్ నాయకులు, మరియు ఇతర కార్యకర్తలుఈ కార్యక్రమం లో పాల్గొన్నారు...

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాహనం డ్రైవర్ సంఘం జిల్లా అధ్యక్ష ఎన్నిక



అనంతపురం, డిసెంబర్ 6 (అనంత ప్రభ)

అనంతపూర్ జిల్లా ప్రభుత్వ వాహన డ్రైవర్లసంఘ భవనం నందు ఈరోజు జరిగిన అధ్యక్ష ఎన్నికల ప్రక్రియలో అనంతపూర్ జిల్లా ఏ. పి. యన్. జి. ఓస్ ఆధ్వర్యంలో ఏ.పీ. జెఎసి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శి చంద్రమోహన్ మరియు సిటీ ప్రెసిడెంట్ మనోహర్ రెడ్డి ఆల్ ఇండియా గవర్నమెంట్ డ్రైవర్స్ అసోసియేషన్ నేషనల్ ప్రెసిడెంట్ వై నాగేశ్వరావు వీరి సమక్షం లో అనంతపూర్ జిల్లా ప్రభుత్వ డ్రైవరులు పి రమేష్ బాబునురెవిన్యూ శాఖ జిల్లా డ్రైవర్ ల అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా డ్రైవర్లు పి నాగభూషణం. హెచ్ఎం భాష వై మల్లికార్జున అయ్యోబు. నారాయణస్వామి ఖాజా సాబ్ బాబు దిన్ వెంకటరాముడు విశ్రాంతి ఉద్యోగులు ఎన్.ఎస్ వరదరాజులు. భాస్కర్, జిల్లా జిల్లా కోశాధికారి ఏ.ప్రవీణ్ కుమార్, జిల్లా ప్రభుత్వ వాహనం డ్రైవర్ లు పాల్గొనడం జరిగినది

## జిల్లా కలెక్టరేట్ కు చేరుకున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి



అనంతపురం, డిసెంబర్ 6 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా పర్యటన నిమిత్తం శనివారం జిల్లా కలెక్టరేట్ కు చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కే. విజయానంద్ గారికి పూల మొక్కను అందించి సాదర స్వాగతం పలికిన జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ గారు..

## అట్టహాసంగా కదిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీమతి అనసూయ ప్రమాణ స్వీకారోత్సవం...

అనంతపురం, డిసెంబర్ 6 (అనంత ప్రభ)

ముఖ్య అతిథులుగా హాజరైన అహుడ చైర్మన్, ఉమ్మడి జిల్లాల జనసేన అధ్యక్షులు శ్రీ టి సి , కదిరి ఎమ్మెల్యే శ్రీ కందికుంట వెంకటప్రసాద్

జనసేన అధ్యక్షులు శ్రీ టీ.సి.వరుణ్ కి అపూర్వ స్వాగతం పలికిన జనసైనికులు..

జనసేన కదిరి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ భైరవ ప్రసాద్ అధ్యక్షతన ప్రమాణ స్వీకారోత్సవ సభ...

ప్రసంగంతో ఆకట్టుకున్న శ్రీ టీ.సి.వరుణ్

శ్రీ పవన్ కళ్యాణ్ ఒక శాఖలో పదివేల మందికి ప్రమోషన్స్ ఇవ్వడం ఒక చరిత్ర...

ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వల్లే ఇది సాధ్యమైంది...

నిజాయితీపరుడైన నాయకుడు బాధ్యతలు ఉంటే ఎలా ఉంటుందో శ్రీ పవన్ కళ్యాణ్ చూపించారు...

పంచాయతీరాజ్ వ్యవస్థలో చేసిన సంస్కరణల వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది..

కూటమి ప్రభుత్వంలో వ్యవసాయాన్ని లాభసాటిగా




మారుస్తాం...

డబల్ ఇంజన్ ప్రభుత్వంలో అన్నదాతలకు అత్యుత్తమ సేవలు అందిస్తాం...

నూతన చైర్పర్సన్ శ్రీమతి అనసూయ చౌదరి కి శుభాభినందనలు తెలిపిన శ్రీ టీ.సి.వరుణ్

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ లు, నగర అధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యులు, మండలాల అధ్యక్షులు, కూటమి నాయకులు, పార్టీ శ్రేణులు, వీరమహిళలు, నాయకులు, జనసైనికులు, పెద్ద ఎత- ్తున పాల్గొన్నారు

## బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నివాళి కే. ఎస్. వర్గం



అనంతపురం, డిసెంబర్ 6 (అనంత ప్రభ)

బాబా సాహెబ్ అంబేద్కర్ అరువై తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా దళితనాయకులు అంబేద్కర్ విగ్రహం నకు పూలు దండాలు వేసి నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కే. ఎస్. సువార్ధన్ రాజు, అక్కులప్ప దాస్ ఇతర నాయకులు పాలుగోన్నారు







## ఈ కాండం రసం తాగితే.. యూరిక్ యాసిడ్ సమస్య తగ్గుతుంది..!

ఈ రోజుల్లో యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరగడం తీవ్రమైన ఆరోగ్య సమస్యగా మారుతోంది. శరీరంలో యూరిక్ యాసిడ్ మోతాదులు పెరిగితే... అది సాధారణంగా కాలి బొటనవేలి ఎముకల మధ్యనో లేదా ఏ మోకాలు ప్రాంతంలోనో ఓ స్ఫటికంగా రూపొందుతుంది. అక్కడి ఎముకలతో ఒరుసుకుపోతూ.. తీవ్రమైన నొప్పి వస్తుంది. దీన్నే గౌట్ సమస్య అంటారు. మనం తీసుకునే ఆహారంలోని ప్యూరిన్స్ విచ్ఛిన్నం అయినప్పుడు యూరిక్ యాసిడ్ ఏర్పడుతుంది. శరీరంలో యూరిక్ యాసిడ్ ఉత్పత్తి పెరిగినా, విసర్జన సరిగా జరగకపోయినా అది రక్తంలో నిలిచిపోయి గౌట్‌కు దారి తీస్తుంది. దీర్ఘకాలం యూరిక్ యాసిడ్ మోతాదులు ఎక్కువగా ఉంటే.. గుండె, మూత్రపిండాలు, కాలేయం వంటి అవయవాలపై దుష్ప్రభావం చూపుతుంది.

యూరిక్ యాసిడ్ సమస్యకు చెక్ పెట్టడానికి ప్యూరిన్ అధికంగా ఉ ండే ఆహారాలకు దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. దీని స్థాయిలు తగ్గించడానికి మెడిసిన్స్ కూడా ఉన్నాయి. అయితే, మీరు యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడానికి.. ఆయుర్వేద నివారణలు కూడా ప్రయత్నించవచ్చు.

తిప్పతీగ..

ఆయుర్వేదంలో వాడే అద్భుతమైన ఔషధ మొక్క తిప్పతీగ. సంస్కృతంలో దీన్ని అమృతవల్లి అంటారు. అంటే మరణం లేకుండా చేసేదని అర్థం. దీని ఆకులు, కాండం, పువ్వు, వేరు, విత్తనం... ఇలా మొక్క మొత్తం ఔషధగుణాలు నిండి ఉంటాయి. ఇందులో మినరల్స్, లవణాలు ఎక్కువగా ఉంటాయి. దీని ఔషధ గుణాలు చాలావరకు కాండం, ఆకుల్లో ఉంటాయి. ఈ సమర్థమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోగనిరోధకశక్తిని మెరుగుపరుస్తుంది. తిప్పతీగ యూరిక్ యాసిడ్, గౌట్ సమస్యకు చెక్ పెట్టడానికి అద్భుతమైన మూలిక, ఇది శరీరంలో పెరిగిన యూరిక్ యాసిడ్ స్థాయిలను న్యూట్రల్ చేతుంది.


తిప్పతీగ కాండం నుంచి సేకరించిన రసం.. గౌట్ సమస్యకు అద్భుతమైన ఔషధంలా పనిచేస్తుందని 2017లో జరిపిన ఓ అధ్యయనం స్పష్టం చేసింది. ఎందుకంటే ఇది శరీరంలో పెరిగిన యూరిక్ యాసిడ్ స్థాయిలను న్యూట్రల్ చేస్తుంది.


ఈ లాభాలు ఉంటాయి..

తిప్పతీగలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్, యాంటీ స్పాస్మోడిక్, యాంటీ అలెర్జిక్, యాంటీ హెచ్ఐవి, యాంటీకాన్సర్ గుణాలు మెండుగా ఉంటాయి. కామెర్లు, మూత్ర సమస్యలు, చర్మ వ్యాధులు, మధుమేహం, రక్తహీనత, ఇన్‌ఫ్లమేషన్, అలర్జీలు.. ఇలా అనేక సమస్యల నివారణలో ఈ తీగని వాడతారు. తిప్పతీగ ఆకులతో చేసిన అరటీస్పూను పొడిని ఉదయం, రాత్రి భోజనం తరవాత నీళ్లలో కలిపి తీసుకుంటే డయాబెటిస్ కంట్రోల్‌లో ఉంటుంది. దీని ఆకులలో ప్రొటీన్, కాల్షియం, ఫాస్పరస్, ఫ్లేవనాయిడ్లు, ఆల్కలాయిడ్స్ , గ్లైకోసైడ్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. డెంగీ, అలర్జీతో వచ్చే జ్వరాలన్నింటికీ తిప్పతీగ మంచి మెడిసిన్‌లా పని చేస్తుంది. కాడలతో సహా దీని ఆకుల్ని మెత్తగా నూరి, నీళ్లలో కలిపి జ్యూస్ / టీ రూపంలో ఖాళీ కడుపుతో తాగితే మంచి రిజల్ట్స్ ఉంటాయి.

ఎలా తీసుకోవాలి..?

తిప్పతీగ తాజా ఆకులు, కాండం తీసుకోని వాటిని రాత్రంతా నీటిలో నానబెట్టండి. ఉదయాన్నే గ్రైండ్ చేసి 1 గ్లాసు నీళ్లలో వేసి సగం అయ్యేవరకు మరిగించాలి. ఆ తర్వాత దీన్ని ఫిల్టర్ చేసి తాగొచ్చు. తాజా తిప్ప తీగను ఆకులతో పాటు దంచి, రసం తీసి తాగొచ్చు. ఎండించి పొడి రూపంలోనూ తీసుకోవచ్చు. చెంచాడు చూర్ణాన్ని వేడినీటిలో కలిపి గానీ కషాయంగా కాచుకొని గానీ తాగొచ్చు. కాండం, ఆకుల రసమైతే పావు కప్పు నుంచి అర కప్పు వరకు తీసుకోవచ్చు.





AP 4PG 67 12 2025 SUNDAY qxp_Layout 1 07-12-2025 05:04 AM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవిందే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిసున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్ట్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రల్లో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com